
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 90 | సోమవారం 6 జూలై 2026 | పేజీలు : 4 | వెల : 3/-



# ఆర్టీజీఎస్.. 24 గంటలూ ప్రజలకు సేవలందించాలి

## పీజీఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

## రియల్ టైమ్ గవర్నెన్సు నుంచి వివిధ అంశాలపై సీఎం చంద్రబాబు సమీక్ష

**(అంకుశం, అమరావతి, జూలై 6):**

రియల్ టైమ్ గవర్నెన్సు కేంద్రం నుంచి రియల్ టైమ్‌లోనే ప్రజల సమస్యలు, ఇబ్బందులపై రెస్పాన్స్ అందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. వేగంగా స్పందించగలిగితేనే పౌరులకు మెరుగైన సేవల్ని అందించగలుగుతామని ఆయన స్పష్టం చేశారు. సీఎస్ ఆధ్వర్యంలో మల్టీ డిపార్ట్‌మెంట్ కోఆర్డినేషన్ సమావేశం జరగాలి. విశాఖ సముద్రం తీరంలో బోటు మునిగి మత్స్యకారులు గల్లంతైన ఘటనలో తక్షణ స్పందనగా ఏపీ విభాగాలు ఎలా స్పందించాయన్నదే కీలకమని అన్నారు. ఆర్టీజీఎస్ కేంద్రం 24 గంటలూ ప్రజలకు సేవలందించేలా చర్యలు చేపట్టాలని సీఎం నిర్దేశించారు. 5 రోజుల జిల్లాల పర్యటన అనంతరం అమరావతికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పురపాలక, పంచాయితీరాజ్, హోం, ఎక్సైజ్ తదితర శాఖల ద్వారా అందిస్తున్న ప్రభుత్వ సేవలపై సమావేశంలో చర్చించారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "ఏఐ మెథడాలజీ ద్వారా చిత్తూరు జిల్లాలో సంతప్తి స్థాయి నమోదు చేస్తున్నాం. అధికారులు క్షేత్రస్థాయి పర్యటనల వల్ల ప్రజాభిప్రాయం నేరుగా తెలుసుకునే అవకాశం ఉంటుంది. నియోజకవర్గ స్థాయిలో లాస్ట్ మైల్ గవర్నెన్స్ ప్రజలకు అందాలి. రాష్ట్ర అభివృద్ధిలో ప్రజాపాలనలో పొలిటికల్ మేనేజ్మెంట్–బ్యూరోక్రటిక్ యాక్షన్ సమపాళ్లలో ఉండాలి. పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి. వివిధ కేటగిరీలు, శాఖలకు చెందిన పీజీఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి ఓ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి. క్షేత్రస్థాయిలో ఫలితాలు కనిపించేలా కలెక్టర్లు, ఉన్నతాధికారులు భాద్యత తీసుకోవాలి." అని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో అన్నా క్యాంటీన్ల ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో మహిళలపై నేరాలు గణనీయంగా తగ్గాలని... గంజాయి ముఠాలను పూర్తిగా నియంత్రించాలన్నారు. క్షేత్రస్థాయిలో తాగునీరు, వ్యర్థాల సేకరణకు స్వచ్ఛ రథాలు, ఇంటింటికీ చెత్త సేకరణ లాంటి అంశాల్లో నిర్దుష్టమైన ఎస్ఓపీ జారీ చేయాలని సీఎం అన్నారు. మున్సిపాలిటీలు, కార్పోరేషన్లలో పేరుకున్న 23 లక్షల మెట్రిక్ - మిగతా 2లో



# ఏపీ హైకోర్టులో అదనపు న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారం

## వారితో ప్రమాణం చేయించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ లీసా గిల్

## 32కు చేరిన న్యాయమూర్తుల సంఖ్య







**(అంకుశం, అమరావతి, జూలై 6):**



ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానంలో అదనపు న్యాయమూర్తులుగా సునీత గంధం, ఆలపాటి గిరిధర్, పురుషోత్తమ్ కుమార్ చింతలపూడి అలియాస్ సీహెచ్ పురుషోత్తమ కుమార్ లు సోమవారం ప్రమాణం చేశారు. హైకోర్టు మొదటి కోర్టు హాల్లో వారితో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్ర హైకోర్టుకు ముగ్గురు అదనపు న్యాయమూర్తుల నియామకానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదముద్ర వేయడంతో కేంద్ర న్యాయశాఖ అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. వీరితో ఏపీ హైకోర్టులో మొత్తం న్యాయమూర్తుల సంఖ్య 32కు చేరింది. ఈ కార్యక్రమంలో హైకోర్టు ఫుల్ బెంచ్ న్యాయమూర్తులు, బార్ కౌన్సిల్ ప్రతినిధులు, హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు, న్యాయాధికారులు, రిజిస్ట్రార్లు, న్యాయశాఖ అధికారులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# నా రక్తంలోనే కాషాయం ఉంది

పేర్ని నాని విమర్శలకు మంత్రి సత్యకుమార్ యాదవ్ కౌంటర్!

చెట్టు పేరు చెప్పుకుని కాయలమ్ముకునే వ్యక్తి పేర్ని నాని అని సత్యకుమార్ ఎద్దేవా

తాను పదవుల కోసం ఆశపడే వ్యక్తి కాదని వ్యాఖ్య

జగన్ ప్రజా వ్యతిరేక విధానాలపైనే తన పోరాటమన్న మంత్రి



వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై ఏపీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, బీజేపీ నేత సత్యకుమార్ యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈరోజు మీడియాతో మాట్లాడిన ఆయన.. పేర్ని నానిని 'చెట్టు పేరు చెప్పుకొని కాయలు అమ్ముకునే వ్యక్తి'గా అభివర్ణించారు. తాను రాజకీయ లబ్ధి కోసం పార్టీలు మారే అవకాశవాదిని కాదని, తన సిద్ధాంతాలకు కట్టుబడి ఉండే వ్యక్తినని స్పష్టం చేశారు "నేను పదవుల కోసం ఆశపడే వ్యక్తిని కాదు. నా రక్తంలోనే కాషాయం, బీజేపీ సిద్ధాంతం ఉన్నాయి.

# రావణ్‌తో వైసీపీకి ఎలాంటి సంబంధాలు లేవు



ఆంధ్రప్రదేశ్‌లో అధికార కూటమి ప్రభుత్వం పోలీసు యంత్రాంగాన్ని వాడుకుంటూ ప్రతిపక్షాలే లక్ష్యంగా రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడుతోందని వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైసీపీ నేతలతో పాటు సోషల్ మీడియా యాక్టివిస్టులు, రాజకీయ విశ్లేషకులను భయభ్రాంతులకు గురిచేసేందుకే అక్రమ కేసులు, అరెస్టుల పర్వానికి తెరలేపారని ఆయన మండిపడ్డారు. వివాదాస్పద యూట్యూబర్ రావణ్ (జోసెఫ్), కేవీఆర్ వంటి వారికి తమ వైసీపీతో ఎలాంటి ప్రత్యక్ష సంబంధాలు లేవని అంబటి స్పష్టం చేశారు. అయినప్పటికీ ఒక సాధారణ యూట్యూబర్‌పై దేశద్రోహం, 'ఉపా' వంటి కఠిన చట్టాలను ప్రయోగించడం ప్రభుత్వ దురహంకారానికి నిదర్శనమన్నారు. చట్ట పరిధి దాటి ప్రవర్తిస్తే చర్యలు తీసుకోవచ్చు కానీ, దారుణమైన సెక్షన్లు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. రావణ్‌ను శారీరకంగా అంతమొందించే ప్రయత్నాలు కూడా జరిగాయని అంబటి సంచలన ఆరోపణ చేశారు.

# తిరుమల వెంకన్నపై అచంచలమైన భక్తి

## 116 ఏళ్ల వయస్సులో కాలినడకన తిరుమలకు చేరుకున్న వృద్ధ భక్తురాలు

## ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసిన టీటీడీ

**అంకుశం న్యూస్ తిరుమల జూలై 6**

శ్రీవేంకటేశ్వర స్వామివారిపై అచంచలమైన భక్తితో 116 ఏళ్ల వయస్సులో కాలినడకన తిరుమలకు చేరుకున్న తమిళనాడుకు చెందిన వృద్ధ భక్తురాలు శ్రీమతి నవనీతమ్మకు టీటీడీ సోమవారం ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసింది. ఇటీవల కాలినడకన తిరుమలకు వెళ్తున్న నవనీతమ్మ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో ఆమె భక్తికి పలువురు ప్రశంసలు వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ సోషియల్ మీడియా ఖాతాల్లో భక్తికి వయస్సు అడ్డురాలేదని, శ్రీవారిపై భక్తులకు ఉన్న విశ్వాసానికి ఈ వృద్ధురాలే నిదర్శనమని పోస్ట్ చేశారు. ఈ క్రమంలో వృద్ధురాలు, ఆమె కుటుంబ సభ్యుల వివరాలు తెలియజేయాలని టీటీడీ చైర్మన్ ఆదివారం ఎక్స్ (ఆ) వేదికగా విజ్ఞప్తి చేశారు. చైర్మన్ సూచనల మేరకు టీటీడీ విజిలెన్స్ అధికారులు వెంటనే చర్యలు చేపట్టి, తమిళనాడు చెన్నైకు చెందిన నవనీతమ్మను గుర్తించి వారిని సంప్రదించారు. చైర్మన్ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం నవనీతమ్మతో పాటు - మిగతా 2లో



## ప్రతి అర్జీని సకాలంలో పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్



**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి,జూలై,6:** ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని బాధ్యతాయుతంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రా+ూా) కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను కలెక్టర్ స్వీకరించి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిశీలించి అర్హత మేరకు పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, వాటి ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నేడు మొత్తం 438 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్, డీఆర్ఓ కొండయ్య,ఎస్‌డిసి విజయ కుమారి, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగజీవన్ రావ్ ఆశయాలతో ముందుకు వెళ్దాం

బాబు జగ్జీవన్ రామ్ 40 వ వర్ధంతి సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని నివాళి



**అంకుశం న్యూస్ విజయవాడ జూలై 6**భారత మాజీ ఉప ప్రధానమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ సాధనకు జీవితాంతం కృషి చేసిన మహానేత బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా గురునానక్ కాలనీ లోని ఎంపీ కార్యాలయం లో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ చిన్ని మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ భారత ప్రజాస్వామ్య చరిత్రలో చెరగని ముద్ర వేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, సామాజిక సమానత్వం, ప్రజాసేవ కోసం ఆయన చేసిన కృషి దేశానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొనడంతో పాటు, కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానమంత్రిగా దేశ అభివృద్ధికి విశేష సేవలు అందించిన మహనీయుడిగా బాబు జగ్జీవన్ రామ్ చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. సమాన అవకాశాలు, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం ఆయన చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఎంపీ కేశినేని చిన్ని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆ మహానేతకు ఘన నివాళులు అర్పిస్తూ, ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సొంగా సంజయ్ వర్మ తెలుగుదేశం పార్టీ తూర్పు నియోజకవర్గ నాయకులు మల్లెలరామకృష్ణ,మాజీ కార్పొరేటర్ నరసింహా చౌదరి ,తెలుగుదేశం పార్టీ నాయకులు మాదిగాని గురునాథం తదితరులు పాల్గొన్నారు..

## పాఠశాల క్రీడా ఛాంపియన్‌షిప్ కోసం రూ. 3 లక్షల విరాళం

**– : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**



**అంకుశం న్యూస్అనంతపురం, జూలై 06 :** అనంతపురం జిల్లా పాఠశాల క్రీడా ఛాంపియన్‌షిప్ – 2026 కోసం సిఎస్‌ఆర్ కింద సప్తగిరి క్యాంపైర్ ప్రైవేట్ లిమిటెడ్ వారు మూడు లక్షల రూపాయల విరాళాన్ని అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పాఠశాల క్రీడా ఛాంపియన్‌షిప్ – 2026 కోసం సప్తగిరి క్యాంపైర్ ప్రైవేట్ లిమిటెడ్ వారు మూడు లక్షల రూపాయల విరాళానికి సంబంధించిన చెక్ ను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ కు సప్తగిరి కర్పూరం ప్రైవేట్ లిమిటెడ్ తరపున సీనియర్ వైస్ ప్రెసిడెంట్ యు.మహమ్మద్ హనీఫ్, డిఎస్డీఓ మంజుల అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పాఠశాల క్రీడా ఛాంపియన్‌షిప్ – 2026 కోసం సప్తగిరి క్యాంపైర్ ప్రైవేట్ లిమిటెడ్ వారు మూడు లక్షల రూపాయల విరాళం అందించడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా సప్తగిరి కర్పూరం ప్రైవేట్ లిమిటెడ్ తరపున సీనియర్ వైస్ ప్రెసిడెంట్ యు.మహమ్మద్ హనీఫ్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా పాఠశాల క్రీడా ఛాంపియన్‌షిప్ ను విజయవంతంగా నిర్వహించడానికి సప్తగిరి కర్పూరం ప్రైవేట్ లిమిటెడ్ తరపున మూడు లక్షల రూపాయలు సిఎస్‌ఆర్ నుంచి విరాళంను అందించడం జరిగిందన్నారు. జిల్లాలో క్రీడలను ప్రోత్సహించే మరియు యువ ప్రతిభను ప్రోత్సహించే ఈ కార్యక్రమానికి మద్దతు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఛాంపియన్‌షిప్ విజయవంతం కావాలని కోరుకుంటున్నామని, ఇది విద్యార్థులకు వారి సామర్థ్యాలను ప్రదర్శించడానికి ఒక అద్భుతమైన వేదికను అందిస్తుందని విశ్వసిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా డిఎస్డీఓ మంజుల మాట్లాడుతూ జిల్లా పాఠశాల క్రీడా ఛాంపియన్‌షిప్ కోసం జిందాల్ ఫ్యాక్టరీ వారు రెండు లక్షల రూపాయలు, గుత్తి రెన్యూ ఎనర్జీ వారు రెండు లక్షల రూపాయలు, అయ్యప్ప క్రాకర్స్ వారు 40 వేల రూపాయలు సిఎస్‌ఆర్ నుంచి విరాళాలను అందించడం జరిగిందని తెలిపారు.

## ఆర్టీజీఎస్.. 24 గంటలూ ప్రజలకు సేవలందించాలి

-మొదటిపేజీ తరువాయి

టన్నుల చెత్తను మూడు నెలల్లోగా తొలగించాలని దీనిపై ప్రజాప్రతినిధులు కూడా శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, పీజీఆర్ఎస్ ద్వారా వస్తున్న దరఖాస్తులను ఆర్థిక, ఆర్థికేతర కేటగిరీలుగా విభజించి పరిష్కారం చూపాలని సీఎం స్పష్టం చేశారు. ఈ విషయంలో కలెక్టర్లు అధికారులు ప్రత్యేకంగా దష్టి సారించాలని సూచించారు. సమీక్ష సమావేశంలో మంత్రి కొలుసు పార్ధసారధి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, పురపాలక, ఎక్సైజ్, పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## తిరుమల వెంకన్న పై అచంచలమైన భక్తి

-మొదటిపేజీ తరువాయి

ఆమె కుటుంబ సభ్యులకు వీఐపీ బ్రేక్ దర్శనం ఏర్పాటు చేశారు. టీటీడీ సిబ్బంది స్వయంగా ఆమెను బయోమెట్రిక్ కేంద్రం నుంచి దర్శనం వరకు వెంట ఉండి అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో టీటీడీ ఈఓ ముద్దాడ రవిచంద్ర వృద్ధ భక్తురాలికి వేదపండితులతో వేదాశీర్వచనం చేయించి, పట్టువస్త్రం కప్పి, శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా నవనీతమ్మ మనవడు దిక్పతి మాట్లాడుతూ శ్రీవారి రూపంలో టీటీడీ అధికారులు తమ అమ్మమ్మతో పాటు కుటుంబ సభ్యులకు ఎంతో గొప్ప దర్శన భాగ్యాన్ని కల్పించారని ఆనందం వ్యక్తం చేశారు. ఇందుకు టీటీడీ సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## దళితులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

**బాధితులపైనే కౌంటర్ కేసు నమోదు ఎలా చేస్తారు..?**

**ఎస్సి,ఎస్టీ,సంఘాల రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి**



**అంకుశం న్యూస్ వజ్రకరూర్ జూలై 06 :** దళితులపై దారుణంగా దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి డిమాండ్ చేశారు.సోమవారం వజ్రకరూరు మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం సాకే హరి విలేకరులతో మాట్లాడుతూ.. స్వతంత్ర భారతదేశంలో దళితులను తన్ని,తిట్టడానికి కుల వివక్షతకు గురి చేయాలన్న కారణాల అవసరం లేదన్నట్లుగా ఉందన్నారు. వజ్రకరూరు మండల పరిధిలోని పిసీ ప్యాపిలి గ్రామ దళితులపై బిసి సామాజిక వర్గం ముకుమ్మడిగా దాడి చేయడంతో ఆరు మంది గాయపడిన వారిలో మూడేళ్ల చిన్నారి ఉండడం బాధాకరమన్నారు.పోలీసుల సమక్షంలోనే పట్ట పగలు దళితులపై రాళ్లు,కట్టెలతో దాడి జరిగితే ఇంత వరకు ఎందుకు నిందితులను అరెస్టు చేయలేదని దళితులపైనే కౌంటర్ కేసు అక్రమంగా బనాయించి భయపెడుతున్నారని మండిపడ్డారు.దళితులు న్యాయం కోసం పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేస్తామన్నందుకు పోలీసులు గ్రామానికి వెళ్లి మంతనాలు జరపడం విడ్డూరమన్నారు.దాడి చేసిన వారు దర్జాగా గ్రామంలో తిరుగుతుంటె ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి ఉందోనని దళితులు భయం గుప్పెట్లో బతకడం జరుగుతోందన్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి రిమాండ్ పంపాలని, అలాగే అక్రమంగా బనాయించిన కౌంటర్ కేసు ఎత్తివేయాలని,పిసీ ప్యాపిలి దళితులకు రక్షణ కల్పించడానికి పోలీస్ పికటింగ్ గ్రామంలో ఏర్పాటు చేయాలన్నారు. లేదంటే దళితులను కాపాడుకోవడానికి న్యాయం కోసం ఉన్నతాధికారులను కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలకు సిద్ధమౌతామన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బెంజిమెన్.మాజీ ఎంపీపీ తిప్పయ్య,మాజీ సర్పంచ్ మల్లెల జగదీష్,డీజీహెచ్ ఎస్ ఎస్ అధ్యక్షులు గోపాల్,మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సుగమంచి శ్రీనివాసులు.దళిత నాయకులు ముష్టురు ఎర్రిస్వామి,ఓబన్న,చంద్రశేఖర్,మారెన్న,పిసి ప్యాపిలి గ్రామ దళితులు భీమా, ఓబులేసు,శ్రీనివాస్,రామాంజనేయులు,శంకర్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కె. హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్టిఫికెట్ల ప్రధానం



**అంకుశం న్యూస్ ధర్మవరం జూలై 6** కె.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ బేసిక్స్ ఒ ఎంఎస్ ఆఫీస్ టూల్స్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం చేయడం జరిగింది. ధర్మవరం పట్టణంలో లోని కె.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 02-06-2026 నుండి 03-07-2026 వరకు ఒక నెల రోజుల పాటు నిర్వహించిన "కంప్యూటర్ బేసిక్స్ మరియు ఎంఎస్ ఆఫీస్ టూల్స్" శిక్షణా కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత డిజిటల్ యుగంలో కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి విద్యార్థికి అత్యంత అవసరమని, కంప్యూటర్ నైపుణ్యాలు విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగు పరుస్తాయని తెలిపారు. విద్యార్థులు నేర్చుకున్న నైపుణ్యాలను ఆచరణలో వినియోగించి తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చి దిద్దుకోవాలని సూచించారు.ఈ శిక్షణా కార్యక్రమానికి కో - ఆర్డినేటర్ గా సి ఓబులపతి సమన్వయం కర్తగా వ్యవహరించారు, సహ కో - ఆర్డినేటర్లు గా జి. ధనుంజయ మరియు జి. మీనా కార్యక్రమ నిర్వహణలో చురుకైన పాత్ర పోషించారని పేర్కొన్నారు. సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమంలో డా. ఎస్. చిట్టెమ్మ, డా. బి. త్రివేణి, డా. ఎస్. షమీ ఉల్లా, ఎ కిరణ్ కుమార్, డా బి.గోపాల్ నాయక్, ఎం. భువనేశ్వరి, ఎం. పుష్పావతి, ఎం. సరస్వతి, బి. ఆనంద్ తదితరుల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేసి అభినందనలు అందించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా కే. ప్రభాకర్ రెడ్డి గారు ఒక ప్రకటన లో తెలిపారు. కళాశాల యాజమాన్యం భవిష్యత్తులో కూడా ఇలాంటి నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను అనేకం నిర్వహించాలని విద్యార్థులు ఆకాశీక్షించారు. మరిన్ని అవకాశాలు విద్యార్థులకు కల్పించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా వెల్లడించారు.

## రాసాని రచనలు సామాజిక జీవితచిత్రణలు :

"స్వర్ణముఖి కథలు" పుస్తకావిష్కరణలో వక్తలు



**అంకుశం న్యూస్అనంతపురము, జూలై 6 :** ప్రముఖ కవి, కథకులు, నవలాకారుడు, నాటకకర్త డా. రాసాని వెంకట్రామయ్య రచనలు సామాజిక జీవిత చిత్రణలని పలువురు వక్తలు పేర్కొన్నారు. రాసాని రచించిన "స్వర్ణముఖి కథలు" పుస్తకావిష్కరణ సభ సోమవారం పౌర గ్రంథాలయ శాఖ, విమలాశాంతి సాహిత్య, సాంఘిక, సాంస్కృతిక సేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా సాగింది. జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ సమావేశ మందిరంలో జరిగిన సభకు ప్రముఖ సాహితీ విమర్శకులు ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ విసి ప్రొ. కుసుమకుమారి హాజరై పుస్తకావిష్కరణ చేశారు. ఆత్మీయ అతిథులుగా ప్రముఖ మార్క్సిస్ట్ విమర్శకులు భూమన్, ప్రముఖ రచయిత డాక్టర్ శాంతి నారాయణ హాజరయ్యారు. ప్రముఖ కవి, సాహిత్య విమర్శకులు తూముచర్ల రాజారామ్ విశిష్ట అతిథిగా హాజరై పుస్తక సమీక్ష చేశారు. ఏపీ గ్రంథాలయ పరిషత్ పూర్వ సభ్యులు, అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, ప్రముఖ కవి సాహిత్య విమర్శకులు కొత్వాలు అమరేంద్ర ఆప్తవాక్యం పలికారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, రాసాని పరిశోధనాత్మకంగా 'ఆదియోధుడు', 'వొలికెల బీడు', 'ముద్ర', 'బతుకాట', 'వలస', 'పరస' 'నరమేధం', 'నేలతీపి', 'తరిగొండ వెంగమాంబ', 'చెంచిత', 'మెరవణి', 'ముల్లు గర్ర', 'నాలుగో నాటకం', 'రక్త చందనం' వంటి అనేక కథలు, నవలలు, నాటకాలు వెలువరించారని చెప్పారు. ద్రవిడ సమాజపు లోతులకు వెళ్లి, పరిశోధనలు చేసి, తెలుగు సాహిత్యానికి గొప్ప నవలలు, , నాటకాలు, కథలను అందించిన రాసాని అభినందనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో జిరసం అధ్యక్షులు కొత్తపల్లి సురేష్, సాహితీవేత్తలు, సామాజిక కార్యకర్తలు, డాక్టర్ నానీల నాగేంద్ర, ఈ. కమలాకర్, షహనాజ్, తరిమెల అమరనాథ రెడ్డి, డా. మల్లికార్జున, వంకిరెడ్డి రెడ్డెప్ప రెడ్డి, కమ్మన్న, టివి రెడ్డి, డా. జూటూరి షరీఫ్, షేక్ రియాజుద్దీన్, గుంటి మురళీకృష్ణ భరద్వాజ్, సోమర రాహుల్, అంకే రామలింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెంపుడు కుక్కలకు ఉచిత రేబీస్ టీకాలు



**రాప్తాడు అంకుశం న్యూస్ జూలై 6** ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం రాప్తాడులోని పశువైద్యశాలలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పెంపుడు కుక్కలకు సోమవారం ఉచిత రేబీస్ నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 25 పెంపుడు కుక్కలకు విజయవంతంగా టీకాలు వేశారు. పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ ఆర్. ప్రకాష్, డాక్టర్ యు. సోమేశ్వరి మాట్లాడుతూ... జంతువుల నుండి మనుషులకు వ్యాపించే జూనోసిస్ వ్యాధుల్లో రేబీస్ అత్యంత ప్రాణాంతకమైనదన్నారు. ప్రతి ఏటా పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా రేబీస్ టీకాలు వేయించడం ద్వారా కుటుంబంతో పాటు సమాజాన్ని కూడా ప్రమాదకర వ్యాధుల నుండి రక్షించవచ్చని తెలిపారు. టీకాలు వేయించని యజమానులు రాబోయే రోజుల్లో సమీప పశువైద్యశాలను సంప్రదించి తమ కుక్కలు, పిల్లులకు టీకాలు వేయించుకోవాలని కోరారు.

## అనంతలో ఎస్ఐఆర్ ను వేగవంతం చేయాలి..

– : జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్..

– : అనంతపురం నగరంలోఎస్ఐఆర్ ను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్..




**అంకుశం న్యూస్అనంతపురం, జూలై 06 :** – ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం నగరంలోని ఆదిమూర్తి నగర్ లోని పోలింగ్ కేంద్రం నంబర్ 135, 137 పరిధిలో, ఉమానగర్ మరియు నీరుగంటి వీధి లోని పోలింగ్ కేంద్రం నంబర్ 203 ఒ 209 పరిధిలో, అరవేటి నగర్ మరియు ఎల్లమ్మ కాలనీ ప్రాంతంలో పోలింగ్ కేంద్రం నంబర్ 237 పరిధిలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ను జాయింట్ కలెక్టర్ మరియు అనంతపురం అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గ నోడల్ అధికారి తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి, మరియు ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను సమీక్షించారు. ప్రజలతో మాట్లాడి, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం మరియు ఓటు యొక్క ప్రాముఖ్యత గురించి జాయింట్ కలెక్టర్ అవగాహన కల్పించారు. – ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మరియు నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను పూర్తి చేసేలా చూడాలని బిఎల్ఓలు, సూపర్‌వైజర్లు, ఏఈఆర్ఓలు మరియు ప్రత్యేక అధికారులను ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ విషయంలో ఏవైనా లోపాలు, నిర్లక్ష్యం లేదా అశ్రద్ధ కనిపిస్తే తీవ్రంగా పరిగణించబడుతుందని మరియు సంబంధిత అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని జెసి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జి.రామకృష్ణారెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు, ఎస్ఈ, ఏఈఆర్ఓలు మరియు ప్రత్యేక అధికారులు, బిఎల్ఓలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## ఎస్.వి. గోసంరక్షణశాలకు రెండు చాఫ్ కట్టర్ల కొనుగోలుకు ఈ-టెండర్ల ఆహ్వానం

**అంకుశం న్యూస్ తిరుపతి జూలై 6** ఎస్.వి. గోసంరక్షణశాల డెయిరీ ఫామ్ అవసరాల కోసం రెండు (2) చాఫ్ కట్టర్ల కొనుగోలుకు ఈ-టెండర్లను టిటిడి ఆహ్వానిస్తోంది. ఆసక్తి గల సంస్థలు, సరఫరాదారులు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌లో లాగిన్ అయి కరెంట్ టెండర్స్ విభాగంలో ఎస్వీ గోసంరక్షణ శాల డైరీ ఫామ్ ను సర్కిల్/డివిజన్‌గా ఎంపిక చేసి టెండర్ పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. టెండర్ పత్రాల డౌన్‌లోడ్ ప్రక్రియ 2026 జూలై 06 సాయంత్రం 5.00 గంటలకు ప్రారంభమవుతుంది. టెండర్ పత్రాలను 2026 జూలై 21 సాయంత్రం 5.05 గంటల లోపు సమర్పించాలి. టెండర్‌కు సంబంధించిన పూర్తి వివరాల కోసం 9281413626 నంబర్‌లో సంప్రదించాలని టిటిడి కోరింది.

# ఎస్ఐఆర్‌ను పకడ్బందీగా చేపట్టాలి





**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**అంకుశం న్యూస్‌అనంతపురం, జూలై 6:** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో పకడ్బందీగాప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. సోమవారం అనంతపురం నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ, నాయక్ నగర్, రాంనగర్ ప్రాంతాలలోని ఆయా పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఎన్యుమరేషన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పాల్గొని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత హౌసింగ్ బోర్డ్ లో పలు ఇళ్లను సందర్శించి ఓటర్లతో జిల్లా కలెక్టర్ మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించి ఎస్ఐఆర్ ప్రక్రియలో తమ అర్హతను నిరూపించుకోవాలని సూచించారు. నిర్లక్ష్యం చేస్తే ఓటరు జాబితాలో పేరు కొనసాగింపుపై ప్రభావం పడే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇప్పటివరకు ఎన్యుమరేషన్ ఫారం అందని వారు, అలాగే ఫారం అందినా ఇంకా పూరించి బిఎల్ఓలకు సమర్పించని వారు ఎస్ఐఆర్ ప్రక్రియ పై ఏవైనా సందేహాలు ఉన్న వారు వెంటనే తమ బిఎల్ఓలను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రత్యేక ఓటర్ జాబితా సవరణలో అర్హత కలిగి ఉన్న పౌరుల ఓటు జాబితా నుంచి తప్పిపోకుండా చూడాల్సిన బాధ్యత ఆయా బిఎల్ఓలపై ఉందని, సర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించినప్పుడే అర్హత కలిగిన పౌరుల ఓట్లు జాబితా నుంచి పోకుండా ఉంటాయని కలెక్టర్ తెలిపారు. నిర్దేశించిన గడువులోగా పూర్తిచేయాలని కుటుంబంలో ఓటర్ల వివరాలు ఒకే చోట నమోదు చేసే ఫ్యామిలీ మ్యాపింగ్ అత్యంత కీలకమని, ఓటర్లకు మరింతగా అవగాహన కల్పించి వారు ఓటు హక్కును నిలుపుకునే విధంగా డిజిటలైజేషన్ నమోదులో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.

– ఈ ప్రక్రియలో తమ వంతు బాధ్యతగా రాజకీయ పార్టీలు తమ బిఎల్ఏల ద్వారా మరింత చురుకైన సహకారం అందించాలని కోరారు. మరణించిన వారి ఓట్ల తొలగింపు కొత్త ఓట్ల నమోదు మార్పుల కొరకు ఎనుమరేషన్ ఫారాల సేకరణ తదితర అంశాలపై ఆయా బిఎల్ఓలు, బిఎల్ఏలు మరియు ఓటర్లతో జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సమయం చాలా తక్కువగా ఉన్నందున బిఎల్ఓలు క్షేత్రస్థాయిలో ఉదయం 6 గంటలకు ఉండాలని, ఎక్కువ పోలింగ్ స్టేషన్లపరిధిలో తక్కువ ఓటర్లు ఉన్నారని, తక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, తిరిగి తీసుకోవడానికి వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈనెల 14వ తేదీలోపు ఈ ప్రక్రియ ఖచ్చితంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

– అంతకుముందు హౌసింగ్ బోర్డ్ లో ఉన్న 26వ వార్డులోని 274 పోలింగ్ కేంద్రం పరిధి, నాయక్ నగర్ 33 వ వార్డులోని 148 ,149, 160 పోలింగ్ కేంద్రం పరిధి, 38వ వార్డు 55వ సచివాలయ పోలింగ్ కేంద్రాల పరిధిలో జిల్లా కలెక్టర్ ఎస్ఐఆర్ ను ర్యాండంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఆయా బిఎల్ఓలు, సూపర్వైజర్లు, బిఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# గత 12 సంవత్సరాలనుండి ఆరోగ్య శ్రీ నిధులపైన న్యాయ విచారణ జరిపించాలి

**జిల్లా కలెక్టర్ గారికి డాక్టర్ పోతుల నాగరాజు విజ్ఞప్తి**

**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 6** అనంతపురం జిల్లాలో విచ్చలవిడిగా ఆరోగ్య శ్రీనిధులు దుర్వినియోగమయాయని వాటిపై వెంటనే విచారణ జరిపించాలని న్యాయ విచారణ చేసిదోషులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని రిజర్వేషన్ పరిరక్షణ సమితి జాతీయాధ్యక్షులు పోతుల నాగరాజు డిమాండ్ చేశారు ఆరోగ్యశ్రీ నిధులు దుర్వినియోగంపై జిల్లా కలెక్టర్ గారికి జిల్లా లోని వివిధ సమస్య లపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది అని పోతుల నాగరాజు తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం విద్య కు, వైద్యం కోసం ప్రతి సంవత్సరం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నా కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందడం లేదు. ఒక పైపు కార్పొరేట్ విద్యా సంస్థ లు రకరకాల ఫీజుల పేరుతో, పిల్లల యూనిఫామ్ పేరుతో, పిల్లల ప్రయాణం పేరుతో, పుస్తకాల పేరుతో జరుగుతున్న దోపిడి పైన చర్యలు తీసుకో వాలని,



పిల్లలు ప్రయాణం చేసే వాహనాలలో ఎలాంటి భద్రత ప్రమాణాలు లేవు, కాలం చెల్లిన వాహనాలు పిల్లల ప్రయాణం కు ఉపయోగిస్తూ, పిల్లల ప్రాణాల తొ చెలగాటం ఆడుతున్నారు.వీటిపై చర్యలు తీసుకొని పిల్లల భవిష్యత్తు ను కాపాడాలి అని, అని పోతుల నాగరాజు డిమాండ్ చేశారు వైద్యం కోసం ఆరోగ్య శ్రీ ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్యం కార్పొరేట్, ప్రయివేట్ ఆసుపత్రులలో అందించాలని తీసుకొని వచ్చిన ఈ పతకం ఉద్దేశం ను ఈ ప్రయివేట్ కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యం అనేక అవకతవకలకు పాల్పడినట్లు వస్తున్న కథనాల పైన గత 12 సంవత్సరాలనుండి ఖర్చు చేసిన ఆరోగ్య శ్రీ నిధుల పై విచారణ జరిపించాలని కలెక్టర్ గారికి విన్నపం చేయడం జరిగింది. ఈరోజు కలెక్టర్ అందుబాటులో లేకపోవడం వలన కలెక్టర్ కార్యాలయ పరిపాలన విభాగం అధికారికి వినతి పత్రం అందచేశాము. ఈ కార్యక్రమంలో ఞూ వ్యవస్థాపకులు డాక్టర్ పోతుల నాగరాజు నాయకులు బాషా, చింతన్న, కిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ రైల్వే స్టేషన్‌అన్ని సౌకర్యాలతో తీర్చిదిద్దాం





విజయవాడ రైల్వే స్టేషన్లో ఎంపీ కేశినేని చిన్ని ఆకస్మిక తనిఖీ

పాసింజర్ రెస్ట్ రూమ్స్ ను ప్రారంభించిన ఎంపీ చిన్ని

**అంకుశం న్యూస్ విజయవాడ జూలై 6** విజయవాడ రైల్వే స్టేషన్ ప్రయాణికులతో ఎల్లప్పుడూ రద్దీగా ఉంటుంది అలాంటి రద్దీగా ఉండే ప్రాంతంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాద్(చిన్ని) ఆకస్మిక తనిఖీ చేశారు. ప్లాట్ ఫామ్స్ అన్ని పరిశీలిస్తూ ప్రయాణం చేసే ప్రయాణికులతో ఎంపీ నేరుగా మాట్లాడారు రైల్వే స్టేషన్లో ఉన్న వసతులు సౌకర్యాలు మరియు పరిస్థితులపై నేరుగా మాట్లాడి తెలుసుకున్నారు. ఎంపీ చిన్ని స్టేషన్ కు ఆకస్మికంగా తనిఖీకి రావడంతో ఒక్కసారిగా ప్రయాణికులు ఉన్న పరిస్థితులు వివరించేందుకు ఎంపీ చిన్ని దగ్గరికి వచ్చి విషయాలని సమగ్రంగా ఎంపీ దృష్టికి తెలిపారు ప్రయాణికులు తెలిపిన సమాచారం మేరకు రైల్వే స్టేషన్లో ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి ఉన్నటువంటి వాస్తవ పరిస్థితుల న్నింటినీ ఎంపీ కేశినేని చిన్ని తీసుకువెళ్లారు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు అసౌకర్యం కలగకుండా చూడాలని సిబ్బందికి తెలియజేశారు అదేవిధంగా వి ఆర్ కే సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పాసింజర్ రెస్ట్ రూమ్స్ ను సైతం ఎంపీ కేశినేని చిన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ చిన్ని మాట్లాడుతూ దేశంలోనే అతి పెద్ద రైల్వే స్టేషన్ విజయవాడ రైల్వే స్టేషన్ అని అమృత్ భారత్ కింద విజయవాడ రైల్వే స్టేషన్ ను ఏర్పాటు చేయాలని ఇప్పటికే పార్లమెంట్ దృష్టిలో మూడు నాలుగు సార్లు విజ్ఞప్తి చేసినట్లు ఎంపీ తెలిపారు రైల్వే మంత్రిత్వ శాఖ అదేవిధంగా అందరూ చెప్పింది విజయవాడ రైల్వే స్టేషన్ బిగ్గెస్ట్ రైల్వే స్టేషన్ మాత్రమే కాదు బిజీయస్ట్ రైల్వే స్టేషన్ అనిఅన్నట్లు తెలిపారు. పి పి మోడల్ లో అభివృద్ధి చేయాలని ఇప్పటికే కేంద్రం పిలుపునిచ్చిన ఇంతవరకు ఏ కాంట్రాక్టర్ ముందుకు రాలేదని టెండర్ లో మార్పులు చేర్పులు చేయవలసిన అంశాలపై త్వరలో జరగబోయే పార్లమెంటు సమావేశాల్లో అటు కేంద్రంలో రైల్వే మంత్రిత్వ శాఖ మంత్రి మరియు అధికారులతో పాటు రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రితో కచ్చితంగా సంప్రదింపులు జరిపి పరిష్కారం వచ్చే దిశగా కృషి చేస్తామని తెలిపారు అన్ని రైల్వే స్టేషన్లో కూడా అమృత్ భారత్ స్కీం కింద అభివృద్ధి చెందాలనేది ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ యొక్క లక్ష్యమని ఎంపీ చిన్ని స్పష్టం చేశారు విజయవాడ రైల్వే స్టేషన్లో రోజుకు 1100 మంది రైల్వే కార్మికులు విధులు నిర్వహిస్తున్న తరుణంలో సౌకర్యాలు ఇంకా మెరుగైనవి రావాల్సిన అవసరం ఉందని దానికోసం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నామని తెలియజేశారు

బి ఆర్ కె సంస్థ ఆధ్వర్యంలో పాసింజర్ రెస్ట్ రూమ్స్ ను ఏర్పాటు చేయడం సంతోషదాయకమని ఎంపీ అన్నారు నార్త్ కి సౌత్ కి మధ్య పెద్ద జంక్షన్ విజయవాడ కాబట్టి విజయవాడ రైల్వే స్టేషన్ లో ప్రయాణికుల రద్దీ అదే విధంగా జంక్షన్ కారణంగా ఎక్కువ మంది ప్రజానీకం వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి విజయవాడ రైల్వే స్టేషన్ లో ఎక్కువ డార్మెటరీస్ కావాలి అని తెలిపారు బి ఆర్ కే వారి ఏర్పాటుచేసిన డార్మెటరీస్ లో అన్ని ఏసీ రూములు మంచి టాయిలెట్స్ సౌకర్యాలతో డార్మెటరీ చాలా అద్భుతంగా ఉందని తెలిపారు రైల్వే వారిని అన్ని సౌకర్యాలతో విజయవాడ రైల్వే స్టేషన్ ను తీర్చిదిద్దాలని ఎంపీ తెలిపారు త్వరలో డిమాండ్ లో ఉన్న మచిలీపట్నం గోవా ట్రైన్ ని సైతం తీసుకురావాలని ప్రయత్నిస్తున్నట్లు ఎంపీ తెలిపారు అమ్మవారి పేరుతో ఒక ట్రైన్ ఏర్పాటు చేయాలని గతంలో రైల్వే మంత్రి దృష్టికి తీసుకువెళ్లామని తప్పకుండా అది కూడా పూర్తి చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీ చిన్ని, నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, ప్రముఖ వ్యాపారవేత్త కే దస్తగిరి, బి ఆర్ కే సంస్థ ప్రతినిధులు మరియు రైల్వే అధికారులు పాల్గొన్నారు

## నసనకోట ఎంజేపీ పాఠాశాలలో ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభం

వచ్చే ఏడాది రాతపరీక్ష ద్వారా అడ్మిషన్లు ఉంటాయన్న సునీత





**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 6** రాప్తాడు నియోజకవర్గం అభివృద్ధి కోసం నిత్యం కృషి చేసినకీ శే పరిటాల రవీంద్ర పరితపించిన విధంగా, అత్యంత వెనుకబడిన రామగిరి ప్రాంతంలో విద్యార్థినులు, వారి తల్లిదండ్రుల కల సాకారమైంది. నసనకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్య ప్రారంభిచాలని దశాబ్ధ కాలంగా ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రయత్నిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం ఇక్కడ ఇంటర్మీడియట్ కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఎంపీసీ, బైపీసీ కోర్సులు మంజూరైన సందర్భంగా 10వ తరగతిలో 450మార్కులకు పైగా వచ్చిన విద్యార్థినిలు అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. రిజర్వేషన్ ప్రకారం అప్లికేషన్లను పరిశీలించి, ఎంపికైన విద్యార్థినిలకు అడ్మిషన్ పత్రాలను అందజేశారు. ముందుగా వాటిని శ్రీ తిరుమల దేవర వెంకటేశ్వర స్వామి వారి పాదాల చెంత ఉంచి పూజలు చేశారు. అనంతరం కీర్తిశేషులు పరిటాల రవీంద్ర గారి ఆశీస్సులు తీసుకొని కళాశాలలో సీట్లు వచ్చిన వారికి అడ్మిషన్ పత్రాలను అందజేశారు. సీట్లు పొందిన విద్యార్థినిలు బాగా చదువుకొని మంచి ఉత్తీర్ణత సాధించి ఈ జూనియర్ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. మొదటి బ్యాచ్ విద్యార్థులుగా మీకు జీవితంలో ఎప్పటికీ గుర్తిండిపోతుందన్నారు. అలాగే మీరు ఈ ఏడాది మంచి ఫలితాలు సాధిస్తే.. మరింత పేరు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత వ్రాత పరీక్ష నిర్వహించడానికి సమయం లేకపోవడం వలన ఈ ఏడాది మార్కుల ఆధారంగా అడ్మిషన్లు కల్పించామన్నారు. వచ్చే సంవత్సరం నుంచి వ్రాత పరీక్ష ఆధారంగా రిజర్వేషన్ పద్ధతిలో విద్యార్థుల ఎంపిక జరుగుతుందని స్పష్టం చేశారు. వెనుకబడిన ఈ ప్రాంతంలో విద్యార్థినిల కోసం జూనియర్ కళాశాల ఉండాలని అప్పట్లో పరిటాల రవీంద్ర పరితపించే వారని.. ఆయన కల ఈ రోజు సాకారమైందన్నారు. ఆయన స్ఫూర్తితోనే ఈ పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దామన్నారు. ఇక్కడ ఇంటర్మీడియట్ కళాశాలకు అనుమతి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బీసీ సంక్షేమశాఖ మంత్రి సవితకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు...

## చట్ట పరిధిలో సమస్యలు పరిష్కరించండి

జిల్లా పోలీస్ శాఖ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 134 పిటిషన్లు

ప్రజావాణి' ద్వారా అర్జీల రూపకల్పన

అనంత జిల్లా ఎస్పీ పి జగదీష్





**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం జూలై 6** అనంతపురం జిల్లా పోలీస్ శాఖ నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదులు పిటిషన్లు చట్టపరిధిలో వెంటనే పరిష్కారం చూపాలని పోలీస్ శాఖ ప్రతిష్ట పెంచాలని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ పోలీస్ అధికారులకు ఆదేశించారు అనంతపురం జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా ఎస్పీ పి.జగదీష్ బాధితుల నుండి మొత్తం 134 పిటిషన్లను స్వీకరించారు. స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, చట్ట పరిధిలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత సమయంలోగా పరిష్కరించి బాధితులకు తక్షణ న్యాయం చేయాలని లిఎస్పీ జగదీష్ అధికారులను ఆదేశించారు. ఞూ× ప్రజావాణి' సాంకేతికతలి : చదువుకోని లేదా తమ సమస్యలను లిఖితపూర్వకంగా రాయలేని బాధితుల కోసం ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన ఞూ× ప్రజావాణి' విధానం విజయవంతంగా కొనసాగింది

**వాయిస్ టు టెక్స్ :** ఈ సాంకేతికత ద్వారా బాధితుల మాటలను స్వీకరించి, అత్యంత ఖచ్చితమైన చట్టపరమైన అర్జీగా డిజిటల్ రూపంలో ఇచ్చారు. పిటిషన్ రైటర్ల ప్రమేయం లేకుండా కేవలం మాటల రూపంలో సేకరించిన వివరాలతో 10 అర్జీలను చట్టబద్ధమైన ఫార్మాట్‌లో సిద్ధం చేశారు.?ఎస్పీ జగదీష్ ప్రత్యేక దృష్టిలి : డిజిటల్‌గా త్వరితగతిన తయారైన ఈ అర్జీలను బాధితులు నేరుగా ఎస్పీ గారికి సమర్పించగా, ఆయన వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కారానికి మార్గం సుగమం చేశారు.ఉచిత భోజన సదుపాయంలి : ూ+=ూ కార్యక్రమానికి వచ్చే అర్జీదారుల కోసం ఇస్కాన్ (×ూఖజూచీ) సహకారంతో ఉచిత భోజన సదుపాయాన్ని కల్పించారు. పాల్గొన్న అధికారులు : ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీలు ఎం.నాగభూషణం, మహబూబ్ బాషా, జిల్లా పోలీస్ కార్యాలయ ఞూూ సిబ్బంది మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 06:** భారతదేశ సమైక్యత, జాతీయవాద భావజాలంకోసం పాటు బడిన డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా అనపర్తి మండలం రామవరంలో ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు కర్రి బుల్లిరెడ్డి, నల్లమిల్లి గోపాలకృష్ణారెడ్డి, నల్లమిల్లి సుబ్బారెడ్డి,సబ్బెళ్ళ సుధాకర్ రెడ్డి,మాజీ సర్పంచులు గొల్లు హేమ తులసి, గిరడా గంగాభవాని, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 45 రోజుల్లో 141 మొబైల్ ఫోన్లను రికవరీ చేసిన శ్రీ సత్యసాయి జిల్లా పోలీసులు

**రూ.29 లక్షల విలువైన 141 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసిన జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్**



**అంకుశం న్యూస్, పుట్టపర్తి,జూలై :6:** పుట్టపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ గారు రూ.29 లక్షల విలువైన 141 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రతి ఒక్కరి జీవితంలో మొబైల్ ఫోన్ అత్యంత ముఖ్యమైన సాధనంగా మారిందని, అందువల్ల దానిని ఎల్లప్పుడూ జాగ్రత్తగా భద్రపరచుకోవాలని సూచించారు.శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న మరియు చోరీ కేసులకు సంబంధించి సి ఈ ఐ ఆర్ పోర్టల్, ఐ ఎం ఈ ఐ నంబర్లు,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా ఫోన్లను గుర్తించి రికవరీ చేసినట్లు తెలిపారు.గత ఐదు నెలల్లో మొత్తం 270 మొబైల్ ఫోన్లను బాధితులకు తిరిగి అందజేయడం జరిగిందన్నారు.మొబైల్ ఫోన్‌ను ఎల్లప్పుడూ భద్రంగా ఉంచుకోవాలని, బస్టాండ్లు,మార్కెట్లు, షాపింగ్ ప్రాంతాలు, బస్సు ప్రయాణాల్లో ప్రత్యేక అప్రమత్తత పాటించాలని సూచించారు.మొబైల్ పోయిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని తెలిపారు.బిల్లు లేదా సరైన పత్రాలు లేని సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్లను కొనుగోలు చేయరాదని హెచ్చరించారు. వ్యక్తిగత సమాచారం,బ్యాంకింగ్ వివరాలు,కుటుంబ ఫోటోలు వంటి విలువైన డేటా రక్షణ కోసం వెంటనే ఫోన్‌ను బ్లాక్ చేయించుకోవాలని సూచించారు.ఇంటి దొంగతనాల నివారణకు ఎల్ హెచ్ ఎం ఎస్ ప్రతి ఒక్కరూ తమ ఇళ్లకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. పండుగలు లేదా ఇతర అవసరాల కోసం ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లే వారు ఎల్ హెచ్ ఎం ఎస్ యాప్‌లో ముందస్తుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. కనీసం ఒక రోజు ముందుగానే యాప్ ద్వారా పోలీసులకు సమాచారం అందితే, పోలీసు సిబ్బంది ఇంటి వద్ద సెన్సార్ కెమెరాలను ఏర్పాటు చేస్తారని వివరించారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో కెమెరా ముందు ఏదైనా కదలిక జరిగిన వెంటనే కంట్రోల్ రూమ్‌కు అలారం చేరుతుందని, ఆ సమాచారం అందిన వెంటనే సమీపంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసు బృందాలు అప్రమత్తమై మూడు నుంచి నాలుగు నిమిషాల్లో ఘటనాస్థలానికి చేరుకునేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.దీంతో ఇంటి దొంగతనాలను సమర్థవంతంగా నివారించే అవకాశం ఉంటుందన్నారు. ఈ సేవ కోసం ప్రజలు ప్రత్యేకంగా ఎలాంటి ఏర్పాట్లు చేయాల్సిన అవసరం లేదని, యాప్ ద్వారా సమాచారం ఇవ్వడమే సరిపోతుందని స్పష్టం చేశారు.బాధితుల ఆనందం తమకు ఎంతో విలువైన మొబైల్ ఫోన్లు తిరిగి అందడంతో 141 మంది బాధితులు జిల్లా ఎస్పీకి, సైబర్ క్రైమ్ విభాగానికి,క్యాట్ టీం పోలీస్ అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పోలీసు అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ.మొబైల్ ఫోన్ల రికవరీలో విశేష కృషి చేసిన ఐటీ కోర్--సైబర్ క్రైమ్ క్యాట్ టీం విభాగం,సీఐలు గోపీనాథ్ రెడ్డి, సతీష్ కుమార్,పోలీస్ సిబ్బంది చంద్ర, శ్రీనివాసులు, షమీర్, సీసీఎస్ సిబ్బంది కృష్ణానాయక్, నరసింహమూర్తి తదితరులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీమతి అంకిత సురాన ఐపీఎస్,సైబర్ క్రైమ్ సీఐ గోపీనాథ్ రెడ్డి, క్యాట్ టీం,సోషల్ మీడియా సిబ్బంది మరియు మొబైల్ ఫోన్లు పొందిన బాధితులు పాల్గొన్నారు.

# ధర్మవరం పట్టణం, ఎన్డీఏ కార్యాలయంలో డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి వేడుకలు



**అంకుశం న్యూస్ ధర్మవరం, జూలై 06:--** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, గొప్ప జాతీయవాది, విద్యావేత్త, దార్శనిక నాయకుడు డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి 125వ జయంతి సందర్భంగా సోమవారం ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్, నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ భారత రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహనీయుడని కొనియాడారు. దేశ సమైక్యత, జాతీయ సమగ్రత, భారతీయ సంస్కృతి పరిరక్షణ కోసం ఆయన తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. చిన్న వయస్సులోనే కలకత్తా విశ్వవిద్యాలయానికి అత్యంత పిన్న వయస్కుడైన వైస్ ఛాన్సలర్‌గా సేవలందించిన ఆయన, స్వాతంత్ర్యం అనంతరం కేంద్ర మంత్రివర్గంలో కీలక బాధ్యతలు నిర్వహించినప్పటికీ, దేశ ప్రయోజనాల విషయంలో రాజీ పడకుండా తన పదవికి సైతం రాజీనామా చేశారని గుర్తుచేశారు. దేశంలో జాతీయవాద రాజకీయాలకు బలమైన పునాది వేయాలనే సంకల్పంతో భారతీయ జనసంఘ్‌ను స్థాపించిన మహోన్నత నాయకుడు డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని మంత్రి అన్నారు. వ్యక్తిగత పదవులు, అధికారాల కంటే దేశ ప్రయోజనాలకే ఆయన అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. జమ్మూ-కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించిన వ్యవస్థను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారని, “ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, రెండు ప్రధానులు ఉండకూడదు” అనే ఆయన నినాదం భారత ఐక్యతకు ప్రతీకగా నిలిచిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. దేశ సమగ్రత కోసం ఉద్యమిస్తూ జమ్మూ-కాశ్మీర్‌లో అరెస్టుకు గురై, నిర్బంధంలోనే ప్రాణాలు కోల్పోయిన మహాత్యాగి డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని పేర్కొన్నారు. దేశం కోసం ఆయన చేసిన త్యాగం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని అన్నారు. డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ కలలు కన్న బలమైన, సమైక్య భారత నిర్మాణ దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని మంత్రి తెలిపారు. జాతీయ సమైక్యత, సుశాసనం, అభివృద్ధి లక్ష్యాలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను ప్రతి బీజేపీ కార్యకర్త ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవలో మరింత నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గ బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ పదాధికారులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారికి ఘన నివాళులు తెలియజేసారు

## లోఓల్టేజ్, హై ఓల్టేజ్‌తో నష్టపోతున్న ప్రజలు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 06:** మొన్నటి వరకు లోఓల్టేజ్ ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు ఇప్పుడు హైఓల్టేజ్ తో నష్టపోతున్నారు. మండపేట మండలం ఏడిద కొత్తపేటలో హైఓల్టేజ్ రావడంతో పలువురి ఇళ్లల్లో విద్యుత్ పరికరాలు కాలిపోయాయి. ఆదివారం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో హై వోల్టేజ్ విద్యుత్ రావడంతో అప్పటికి ఆన్ లో ఉన్న విద్యుత్ పరికరాలు దెబ్బతిన్నాయి. దీంతో బాధితులు తీవ్ర నష్టానికి గురయ్యామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మరోసారి ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా ట్రాన్స్ కో అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## కదిరి పట్టణ ప్రజలకు అత్యవసర విజ్ఞప్తి

**మీ ఓటు హక్కును కాపాడుకోండి టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్**



**అంకుశం న్యూస్,కదిరి,జూలై:** 6ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ఎస్ఐఆర్ తుది దశకు చేరుకుంది.ఈ నేపథ్యంలో ప్రతి అర్హులైన ఓటరు తన ఓటు హక్కు సురక్షితంగా ఉండేలా తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి చేసి, తన పరిధిలోని బీఎల్ఓకు వెంటనే అందజేయాలని కదిరి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ విజ్ఞప్తి చేశారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా,కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు ప్రత్యేక సహాయ బృందాలను ఏర్పాటు చేశారు.ఈ బృందాలు ప్రతి వార్డులో పర్యటిస్తూ,ఫారాలు నింపలేని వారికి ఇంటి వద్దనే అవసరమైన సహాయం అందించి, పూర్తి చేసిన ఫారాలను సంబంధిత బీఎల్ఓలకు అందజేసే ఏర్పాట్లు చేస్తున్నాయి. అందువల్ల,ఫారాలు నింపడంలో ఇబ్బంది ఉన్నవారు లేదా ఇంకా ఫారాలు సమర్పించని వారు వెంటనే మీ వార్డులోని బీఎల్ఓ, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు లేదా ప్రత్యేక సహాయ బృందాన్ని సంప్రదించండి.మీ వివరాలను సక్రమంగా నమోదు చేసి,ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా పూర్తి సహకారం అందించబడుతుంది.ఒక్క నిర్లక్ష్యం వల్ల మీ ఓటు హక్కు ప్రమాదంలో పడే అవకాశం ఉంది. కాబట్టి చివరి తేదీ కోసం వేచి చూడకుండా వెంటనే ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించి, మీ ఓటు హక్కును భద్రపరచుకోండి.ప్రతి అర్హుడైన ఓటరు ఓటర్ల జాబితాలో కొనసాగడం ప్రజాస్వామ్య బలోపేతానికి అత్యంత అవసరం.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కదిరి పట్టణ ప్రజలు తమ పూర్తి సహాయ సహకారాలు అందించాలని డైమండ్ ఇర్ఫాన్ తెలియజేశారు .

## పార్టీ నిర్మాణ సారధుల సమాచార సేకరణకి సహకరించిన వారికి కృతజ్ఞతలు-ఎమ్మెల్యే బత్తుల



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 06:** జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కార్యక్రమంలో భాగంగా నన్ను ఏలూరు పార్లమెంట్ ఏడు నియోజకవర్గాల అబ్జర్వర్ గా బాధ్యతలను నాకు అప్పగించిన జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి, అలాగే గత ఏడు రోజులుగా అంకితభావం, క్రమశిక్షణ, నిజాయితీ, సమయపాలన, యువ నాయకత్వం చక్కటి క్రమశిక్షణతో నిరంతర సహాయ సహకారాలతో దరఖాస్తుదారులకు ప్రతి సందేహాన్ని ఓర్పుతో నివృత్తి చేస్తూ, ప్రతి అంశాన్ని స్పష్టంగా వివరించి, జట్టుగా పనిచేసే ఒక కుటుంబంలా కలిసి ఈ అప్లికేషన్ స్వీకరణ బాధ్యతను విజయవంతంగా పూర్తిచేసిన పార్లమెంట్ కమిటీ సభ్యులకు, ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల జనసేన నాయకులకు, జనసైనికులకు, వీర మహిళలకు సుదూర ప్రాంతాల నుండి అప్లికేషన్ అందజేసిన ఔత్సాహిక జనసేన సారధులకు రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ కాలబైరవస్వామి ఆలయపునఃనిర్మాణానికి శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే వేగుళ్ళ



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 06:** మండపేట పట్టణంలోని సువర్ణ వర్తక వీధి (గోల్డ్ మార్కెట్) సమీపంలో వెలసిన అత్యంత పురాతనమైన, సుమారు 400 సంవత్సరాల చరిత్ర గల శ్రీ కాలభైరవస్వామి ఆలయాన్ని నూతనంగా పునర్నిర్మించేందుకు (జీర్ణోద్ధరణ) శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా నిర్వహించిన శంఖుస్థాపన (భూమి పూజ) కార్యక్రమం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కాలం నాటి ఈ పురాతన ఆలయాన్ని పునర్నిర్మించడం స్థానిక ప్రజల ఆధ్యాత్మిక భాగ్యమని కొనియాడారు. ఆలయ ప్రాంగణంలో వేద పండితులు, అర్చకుల ఆధ్వర్యంలో కార్యక్రమం శాస్త్రోక్తంగా సాగింది. గణపతి పూజ, పుణ్యాహవాచనంతో పూజలు ప్రారంభమయ్యాయి. కాలభైరవ స్వామి అనుగ్రహం కోసం ప్రత్యేక హోమాలు, నవగ్రహ పూజలు నిర్వహించారు. శాస్త్రోక్తమైన ముహూర్త బలంతో శంఖుస్థాపన శిలలను ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ, రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ గడి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## వజ్రకరూర్ మాజీ సర్పంచ్ మోనాలిసా తండ్రి మృతి

**నివాళులర్పించిన కుల సంఘాలు పార్టీ నాయకులు**



**అంకుశం న్యూస్ వజ్రకరూరు జూలై 6 :** వజ్రకరూర్ మేజర్ గ్రామపంచాయతీ మాజీ తాజా సర్పంచ్ ఎమ్. మోనాలిసా తండ్రి దావీదు సోమవారం తెల్లవారు జామున 3:00 గం అనారోగ్యంతో మృతి చెందారు. మృతి చెందిన దావీదు వజ్రకరూరు మండలంలో అందరికీ సుపరిచితుడు,స్నేహశీలి మంచి మనసు కలిగిన వ్యక్తి అందరితో నూ కలుపుగోలుగా ఉండే వ్యక్తి అని గుర్తు చేసుకున్నారు. పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ లో వర్క్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించారని దాదాపు వజ్రకరూరు మండలంలో 14 సంవత్సరాలు ఆయన వర్క్ ఇన్స్పెక్టర్ గా పిఆర్ డిపార్ట్మెంట్ లో విధులను నిర్వహించారన్నారు. నివాళులర్పించిన వారిలో వజ్రకరూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సోమశేఖర్ రెడ్డి, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు డిష్ .సురేష్,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ మల్లెల జగదీష్,మాజీ ఎంపీపీ తిప్పయ్య, ప్రజాసంఘాల నాయకులు సాకే హరి, నింబగల్లు గోపాల్, చిన్న రాయుడు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్యాపిలి కిష్ట, బీమా,పురుషోత్తం,శ్రీరాములు ఓబులేసు తదితరులు దావీదు భౌతిక కాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని కోరారు.

## బాబు జాగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్బంగా నివాళులర్పించిన మంత్రి సుభాష్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 06:** విజయవాడ లో ని కృష్ణ లంక బైపాస్ రోడ్ లో గల భారత మాజీ ఉప ప్రధానమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయానికి చిరస్మరణీయ కర్త అయిన బాబు జాగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా విగ్రహం వద్ద రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ, బాబు జాగ్జీవన్ రామ్ తన జీవితాన్ని అణగారిన వర్గాల అభ్యున్నతికి అంకితం చేసిన మహోన్నత నాయకుడని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాసేవ అనే విలువలకు ఆయన జీవితమే నిదర్శనమని పేర్కొన్నారు. కార్మికులు, పేదలు, వెనుకబడిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి దేశానికి చిరస్మరణీయమని మంత్రి అన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సామాజిక న్యాయం, సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. బాబు జాగ్జివన్ రామ్ చూపిన మార్గంలో నడుస్తూ ప్రతి పేద కుటుంబం అభివృద్ధి చెందేలా, కార్మికుల సంక్షేమానికి మరింత ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి, ప్రధాన కార్యదర్శి గంధం పల్లం రాజు, వాసంశెట్టి చిన్నబాబు కృష్ణలంక ఆటో స్టాండ్ కార్మికులు పాల్గొన్నారు